



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

బుధవారం 15 అక్టోబర్ 2025 5 పేజీలు

### భూభారతి పెండింగ్ దరఖాస్తులను

# వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వారం రోజులలోగా భూభారతి పెండింగ్ దరఖాసు_త్తలను పరిష్కరించాలని అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మహమ్మద్ నగర్, బిచ్కుంద, గాంధారి, లింగంపేట మండలాల తహసిల్దార్లతో సమావేశం నిర్వహించి భూభారతి పెండింగ్ దరఖాస్తుల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎదుర్కొంటున్న ప్రజల భూ సమస్యను వేగంగా, పారదర్శకంగా పరిష్కరిం చేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించి సంబంధిత రైతులకు న్యాయం చేయవలసిన బాధ్యత అధికారుల పైన ఉన్నదని అన్నారు. వెంటనే ప్రత్యేక డ్రైవర్ నిర్వహించి మీ మండలాల్లో ఉన్న భూభారతి దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లోగా పరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారం త్వరగా జరిగేలా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, సంబంధిత ఆర్డీవోలను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, కలెక్టరేట్ సూపరెంటిండెంట్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయం మేరకు

# అధ్యక్షుని నియామకం

### - ఎసిసి అబ్జర్వర్ రాజగోపాల్ కరోలా

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎన్నిక నియామకంలో భాగంగా విస్తృతస్థాయి కాంగ్రెస్ నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశంలో ముఖ్య అతిథిగా ఎసిసి అబ్జర్వర్ రాజగోపాల్ కరోలా పాల్గొని పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని అట్టడుగు భాగం నుండి పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కోసం కామారెడ్డి నియోజకవర్గ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం కామారెడ్డి పట్టణ ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు, నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి మండల (మిగతా 2లో)




### జిల్లా ప్రజలు ట్రాఫిక్ నియమాలను

# కచ్చితంగా పాటించాలి

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక జాతీయ రహదారి పక్కన ఉన్న ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ భవనాన్ని మంగళవారం రోజున జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సందర్శించారు. జిల్లా ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చి తంగా పాటించాలి.కామారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలోని ఎన్‌హెచ్-44 పక్కన ఉన్న ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ భవనాన్ని ఈ రోజు జిల్లా పోలీస్ అధికారి యం. రాజష్ చంద్ర సందర్శించారు. ఈ సందర్శనలో జిల్లా ఎస్పీతో పాటు అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీగా మాట్లాడుతూ ఈ భవనాన్ని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, మైనర్ డ్రైవింగ్ చేసిన వారికి అవగాహన కల్పించడం, అలాగే ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌గా ఉపయోగించబోతున్నాం. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచే దిశగా ఈ సెంటర్ ఎంతో (మిగతా 2లో)



### నేర రహిత కమిషనరేటుగా మార్చడానికి

# తమ వంతు కృషి..

- 2017 నుండి 2025 వరకు కమ్యూనిటి కాంటాక్టు మొత్తం 8713 సి.సి టివిలు ఏర్పాటు..
- సి.సి కెమెరాల ఏర్పాటుకు ప్రజలలో చైతన్యం రావాలి..
- సి.సి కెమెరాల ఏర్పాటులో నాణ్యమైనవి ఏర్పాటుచేయాలి
- పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**



గతంలో దొంగతనాలు, ఇతరులపై దాడులు, ప్రజలకు తెలియకుండానే మోసం చేయు సంఘటనలు ఎన్నో జరిగినాయి. వీటిలో చాలాకేసులలో ఎలాంటిది రికవరి అయిన దాఖాలు చాలా తక్కువ, దొంగ దొరికిన అట్టి కేసులో ప్రాపర్టి రికవరి అవడం చాలా తక్కువగా ఉండేది. లేదా ఇతరులపై దాడులు జరిగిన సమయంలో ఎవరు దాడులు చేసిని వారిని గుర్తుపట్టడం చాలా కష్టంగా ఉండేది. అలాంటిది ప్రస్తుతం నిజామాబాద్ జనం రద్దీగల ప్రదేశాలు ఎక్కువగా ఉన్నాయి, వాణిజ్య వ్యాపార సాముదాయాలు అప్పటికన్న ప్రస్తుతం చాలా ఎక్కువగా అయ్యాయి, సినిమా దియేటర్లు, బంగారు దుకాణాలు, వస్త్ర వ్యాపారాలు, గ్యాస్ దుఖాణాలు, విధ్యాసంస్థలు, కాలేజీలు, యూనివర్సిటీ అపార్టుమెంట్లు, మొదలగునవి చాలా ఏర్పాటు కావడం జరిగింది. ఆ మార్పుకు అనుకూలంగా ఎక్కడ అభివృద్ధి జరుగలేదు. అభివృద్ధి అనేది నేరారహిత (మిగతా 2లో)

### విద్యార్థినుల ఇబ్బందులు

# గమనించిన పోచారం.

### - ప్రత్యేక బస్సు సర్వీసులు ప్రారంభం

**సూర్య నస్రుల్లాబాద్**



విద్యార్థినులు ఎదుర్కొంటున్న ప్రయాణ ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి తక్షణమే స్పందించి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులను ఏర్పాటు చేయించారు.బాన్సువాడ నుంచి తిమ్మాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం వెళ్తున్న సమయంలో దుర్కి శివారులోని ఎస్ఆర్ఎన్కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద రహదారిపై బస్సు కోసం ఎదురు చూస్తున్న విద్యార్థినులను గమనించిన పోచారం వాహనం ఆపి వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థినులు సమయానికి బస్సులు రాకపోవడం, ఇప్పటికే వచ్చిన బస్సులు నిండిపోవడంతో ఆపడం లేదని తెలియజేశారు. పోచారం వెంటనే బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్‌కి ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థినుల సౌకర్యార్థం ఉదయం కళాశాల నుంచి బాన్సువాడకు, సాయంత్రం తిరిగి బాన్సువాడ నుంచి కళాశాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని సూచించారు. విద్యార్థినులు సురక్షితంగా, సమయానికి కళాశాలకు చేరుకునేలా ఈ చర్యలు తీసుకున్నాము అని పోచారం తెలిపారు.సమస్యపై వెంటనే స్పందించి సహకరించినందుకు విద్యార్థినులు పోచారం శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేర రహిత కమిషనరేటుగా మార్చడానికి తమ వంతు కృషి..

(మొదటి పేజి తరువాయి)

సమాజంగా ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది. కాని అలా కాకుండా ప్రతి రోజు ఎక్కడో ఒక చోట నేరం జరుగుతునే ఉన్నది. ఆ నేరం జరిగిన సంఘటన నుండి బయట పడేలోపు మరి యొక్క సంఘటన జరుగుతుంది. కావున ఈ నేరాల నుండి విముక్తి పోందాలటే ప్రతీ చోట వారి వారి పరిధిలో సి.సి కెమోరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే కొద్ది మాత్రంగానైనా నేరాలు అదుపులో పెట్టవచ్చు. అందుకోసం ప్రతి ఒక్కరు వారి వ్యక్తిగత ఆడాంబరాలకు (వృద్ధా ఖర్చు) లకు ఉపయోగించే ఖర్చులలో కొద్దిపాటి ఖర్చుతో తమ పరిధిలో సి.సి కెమోరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఎంతో కొంత నేరాల నియంత్రణకు నీ వంతు సహయ సహకారాలు అందించిన వారు అవుతారు. కావున ఈ సి.సి కెమోరాల వలన నేరాలు అదుపుచేయడం జరుగుతుంది. నేరాలు చేసేవారు నేరాలు చేయకుండా ఉంటారు. నేరాలు చేసిన వారు ఈ సి.సి టీవి పుటేజీల ద్వారా తొందరగా దొరికి. అట్టి వస్తువులు వెంటనే రికవరి అవుతాయి. దొంగ తప్పించుకోవడానికి ఎలాంటి ఆస్కారం ఉండదు. ఈ సి.సి కెమెరాల వలన. ఈ సి.సి కెమెరాల వలన గతంలో దేశంలో, రాష్ట్రంలో మన నిజామాబాద్లో మరీ ముఖ్యంగా హైదరాబాద్లో ఎన్నో సంఘటనలలో నేరస్తులను త్వరగా పట్టుకోవడం జరిగింది. కావున ప్రజలు కొంత మంది తమ స్వంత విలాసవంతమైన ఖర్చులను చేస్తుఉంటారు. మీ రక్షణ కోసం ఇంటి లోపల మరియు ఇంటి బయట మరియు వీధిలో అవసరం ఉన్న చోట సి.సి కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే ఏలాంటి నేరాలు జరుగ కుండా అరికట్టినవారు అవుతారు. నేరాలు జరిగినప్పుడు బాదపడేకంటే నేరాలు జరుగక ముందు ముందు జాగ్రత్తలు తీసుకోవడం మేలు. ఈ విధంగా ముందు జాగ్రత్తలు తీసుకుంటే దొంగిలించిన మనిషితో పాటు దొంగిలింప బడిన వస్తువులు కూడా అతి తక్కువ సమయంలో దొరికిపోతాయి. సి.సి కెమెరాల ఏర్పాటుకు ప్రజలలో చైతన్యం రావాలి, సి.సి కెమెరాల ఏర్పాటులో నాణ్యమైనవి ఏర్పాటుచేయాలి. కావున గతంలో కంటే ప్రస్తుత సమాజంలో అభివృద్ధి చెందుతున్న అన్ని ప్రాంతాలలో సి.సి కెమోరాలు తప్పకుండా అవసరం, ఎక్కడ ఎలాంటినేరాలు జరిగిన అతితక్కువ సమయంలో నేరం చేసిన వారిని పట్టు కోవడంమే కాకూండా, వారు దొంగిలించిన అన్ని వస్తువులను అతితక్కువ సమయంలో రికవరి చేయడం జరుగు తుంది. కావున ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులు. మీరు దొంగతనాలు జరుగకుండా నివారించే పోలీసులు, ప్రాపార్టీ నియంత్రణ ఒక వ్యక్తి లేదా ప్రాణానికి గాని, ఆస్తికి గాని నివారించే భాధ్యత ప్రతివ్యక్తి యొక్క భాద్యత. భాధ్యతలలో భాగంగా సి.సి కెమోరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఎంతో ఉపయోగ పడుతాయి. సమాజం, మన పట్టణం, మన గ్రామం, మన వీధి బాగుంటే మనం బాగుంటాము. అది గ్రహించి, ఈ సమాజం కోసం, మన కోసం, ఈ సమాజానికి మనమేమిచ్చాం, అనే తపనలో ఈ యొక్క సి.సి కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించి సమాజం పట్ల బాధ్యతగా మొలగాలని మా భావన. పై విధమైన చర్యలకు ఎక్కువ కేసులలో సి.సి కెమోరాలు లేని ప్రాంతాలలో జరిగినవి. నేటి సమాజంలో ఎక్కువ కేసులలో నేరస్తులు దొరికిన అట్టి కేసులో రికవరి చాలా తక్కువగా ఉంటుంది. కొన్ని కేసులలో రికవరి ఉండడం లేదు. చాలా కేసులలో సి.సి కెమోరాల పుటేజి ఎంతో ఉపయోగ పడుతుంది. కోర్టులో ఇలాంటి సాక్షాలు ఎంతో ఉపయోగ పడుతాయి. ఇంకొంత మంది ప్రత్యేకంగా మత పరమైన టెన్షన్ సృష్టిం చడానికి ఇంకొంతమంది ఇతరుల కులాలను / మతాలను కించపర్చుతూ, ఇంకొంతమంది మహిళల పై అసభ్యకరంగా ప్రవర్తించుట / కాలేజీలలో ఈవ్ టీజింగ్ చేస్తు , శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తున్నారు. ఇలాంటి చర్యల వలన " సైబర్ క్రైమ్ రేటు" రోజు రోజుకు పెరుగుతున్నది. ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉండాలంటే సి.సి కెమోరాలు ఎంత గానో ఉపయోగపడుతాయి. వాటి వలన నేరాలు అదుపులో ఉంచవచ్చును.

# డిసిసి రేసులో ఏలే మల్లికార్జున్

**- 25 ఏళ్ల రాజకీయ అనుభవం - యూత్ లో క్రేజ్ ఉన్న నాయకుడు**
**- సౌమ్యుడు మృదు స్వభావి - అందరిని కలుపుకుపోయే తత్వం**
**- కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడు**

**సూర్య నిజాంసాగర్**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి రేసులో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలే మల్లికార్జున్ ఉన్నారు. నిజాంసాగర్ మండల కేంద్రానికి చెందిన మల్లికార్జున్ కుటుంబం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగు తోంది. మల్లికార్జున్ తండ్రి దివంగత నేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలే సంగమేశ్వర్ నిజాంసాగర్ సర్పంచిగా, ఎంపీ టీసీగా విధులు నిర్వహించి మండలంలో మంచి నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా చివరి శ్వాస మరణించే వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ మంచి నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తండ్రి వారసత్వాన్ని అంది పుచ్చుకున్న మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీలో తనదైన ముద్ర వేసుకున్నారు. 25 సంవత్స రాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. మల్లికార్జున్ 1982వ సంవత్సరంలో జన్మిం చారు. వీరశైవ లింగాయత్ కులానికి సంబ ంధించిన వ్యక్తి. విద్యాభ్యాసం డిగ్రీ పూర్తి చేసుకున్నారు. మల్లికార్జున్ రాజకీయ ప్రస్థానం 2000 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2001 నుండి 2004 సంవత్సరం వరకు నిజాంసాగర్ మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా పనిచేశారు, 2005 నుండి 2007 సంవత్సరం వరకు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పనిచేశారు. 2006 నుండి 2010 వరకు నిజాంసాగర్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 2008 నుండి 2011 వరకు నిజాంసారు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేశారు. 2024 నుండి 2025 ప్రస్తుతం నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. నిజాంసాగర్ మండల కేంద్రంలో స్థానికంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారు. గ్రామాల్లో కార్యకర్తలకు ఎవరికైనా ఏ సమస్య వచ్చినా నేనున్నాను అంటూ ముందుంటూ కార్యకర్తల సమస్యలను తీరుస్తూ మంచి నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. మల్లికార్జున్ కు యూత్ లో మంచి క్రేజ్ ఉంది. గ్రామాల్లో యువకులే కాకుండా ప్రతి ఒక్కరూ మల్లికార్జున్ సమస్యలపై స్పందించిన తీరు పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. మండలంలోని గ్రామాల్లో ఏదైనా సమస్య ఉందని తెలిస్తే వెంటనే ఆ సమస్యను పరిష్కరించేందుకు ఆయన చేస్తున్న కృషిని అందరు అభినందిస్తున్నారు. ప్రజల



సమస్యలు తెలిసిన నాయకుడు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కావాలని మండల ప్రజలు ఆశిస్తున్నారు. మల్లికార్జున్ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలందరికీ సుపరిచితమైన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. గ్రామాల్లోని ప్రజలు ఎవరైనా తమ సమస్యలను విన్నవించుకునేందుకు ఆయన వద్దకు వస్తే వచ్చినవారు ఏ పార్టీ వారు అని చూడకుండా తన వద్దకు వచ్చిన వారందరికీ సహాయం చేస్తూ ఉంటారు. రాజకీయాలకు అతీతంగా సహాయ సహకారాలు చేస్తూ మంచి నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ప్రజల మధ్య ఉండే నాయకునికి డిసిసి పీఠం కట్టబెడితే ఆయన ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ పార్టీ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేసే అవకాశం ఉంది. యువకుడు విద్యావంతుడైన మల్లికార్జున్ కు డిసిసి పీఠం దక్కాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు కోరుకుంటున్నారు. మల్లికార్జున్ జిల్లాలో అందరికీ సుపరిచితుడు కావడం ఆయనకు కలిసి వచ్చే అంశం.

## జాబ్ మేళాలో 15 మంది ఎంపిక

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించినటువంటి జాబ్ మేళాలో 15 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్ తెలిపారు , ఈ జాబ్ మేళాలో టీఎస్ కేసి సమన్వయకర్త డాక్టర్ రాజగండీర్ రావు, మెంటల్ అజారుద్దీన్, ప్రతినిధులు కుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు. జాబ్ మేళాలో ఎంపికైనటువంటి విద్యార్థులను అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగ మేళాలు నిర్వహిస్తామని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.



## కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్షుని నియామకం

(మొదటి పేజి తరువాయి)

అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘా అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు తో పాటు ఇతర నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామపంచాయతీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి

(మొదటి పేజి తరువాయి)

ప్రయోజనకరంగా ఉంటుంది అని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలపై శిక్షణ (%ుతీఖుఅఅఅస్త్ర%) ఇవ్వడం, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారా నిర్వహించబడతాయని ఎస్పీ పేర్కొన్నారు. సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలంటూ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ కి జిల్లా ఎస్పీ సూచనలు జారీ చేశారు. జిల్లా ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## వృద్ధులు చిన్నారుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**సూర్య- బిక్కనూర్**



ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా రాత్రిపూట చలి తీవ్రత పెరుగుతుందని, దీంతో వృద్ధులకు, చిన్నా రులకు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్యాధికారి దివ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అలాగే జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల గురించి ఆయా గ్రామాల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించారు.

## బోధన్‌లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలోనీ టిటిడి కళ్యాణ మండపంలో మంగళవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 245 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దార్ విట్టల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన నిర్లక్ష్యానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్న ఆయన, నైతిక విలువలతో ఓటు వేయాలని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్స్, అంబులెన్స్ వారు నిర్వహిస్తున్న దోపిడిపై గట్టి చర్యలు తీసుకుంటామని, అధిక డబ్బులు వసూలు చేసే ఆసుపత్రులపై లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఏసిపి శ్రీనివాస్, జిల్లా నాయకులు గడుగు గంగాధర్, అంతిరెడ్డి రాజిరెడ్డి, స్థానిక నాయకులు గంగా శంకర్, నాగేశ్వరరావు, పాషా మోహినుద్దీన్, తూము శరత్ రెడ్డి, అంకుదాము తదితర ప్రముఖ నాయకులు, వివిధ శాఖల చైర్మన్లు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం షాపులకు 193 దరఖాస్తులు

**- జిల్లా ఎక్సైజ్ అధికారి వి హనుమంత్ రావు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇప్పటి వరకు అనగా అక్టోబర్ 14వ తేదీ వరకు మద్యం షాప్ ల దారాఖాస్తుల ప్రక్రియ 25-27 సంవత్సరానికి మద్యం దుకాణాలకు మొత్తం (193) దరఖాస్తులు రావడం జరిగింది. కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 54దరఖాస్తులు వచ్చాయి. దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం8 వైన్ షాప్లకు 32దరఖాస్తులు వచ్చాయి. ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 25దరఖాస్తులు వచ్చాయి. బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09వైన్ షాప్లకు గాను 44దరఖాస్తులు వచ్చాయి. బీచుకుందా స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 38దరఖాస్తులు వచ్చాయి. ఈ రోజు వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 193దరఖాస్తులు వచ్చాయి.

# బి.ఆర్. గవాయి మీద దాడి

## - అగంతకుండిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్

**సూర్య బోధన్**

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి మీద దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా చూడాలని, ఇలాంటి ఘటనలు పునారవృత్తం కాకుండా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని ఎంఆర్ పిఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భారత దేశ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి మీద దాడికి నిరసనగా కార్యక్రమం చేపట్టారు.నిరసనలో పాల్గొన్న విహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి మాట్లాడుతూ బి.ఆర్. గవాయి మీద దాడి అంటే ప్రజాస్వామ్యం మీద దాడిగా చూడాలని, ఇలాంటి



దాడులు మళ్ళీ పునరావృత్తం కాకుండా చూడా ల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉందని గుర్తు చేశారు. గవాయి మీద దాడి చేసిన అగంతకుండిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ఎంఆర్‌పిఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ ప్రజాస్వామిక దేశంలో భౌతిక దాడులు హేయమైన చర్య అని, బి.ఆర్. గవాయి దళితుడు కాబట్టే ఈ దాడి జరిగిందని, సిజెఐ దళితుడు కాకుండా అగ్రకులాల వారు అయితే ఈ దాడి జరిగేదా అని ప్రశ్నించారు. దళితుల ఆత్మగౌరవం కోసం ఎంతకైనా తెగిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సరికేల పోశెట్టి, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు మైలారం బాలు, ఎంఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు తెడ్డు గంగారాం, ఎంఇఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్, నాంపల్లి, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు మారుతి, ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు యమున, స్వప్న, ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాసింగారి భూమయ్య, ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ ప్రవీణ్, ఆకారం రమేష్, ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శులు నాగం ప్రదీప్, చెపూరి శ్యాం, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు మహేష్, రాము, ప్రశాంత్, ఎంఆర్‌పిఎస్ టౌన్ నాయకులు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న మంచినీటి ట్యాంకును కూల్చివేయాలి

**సూర్య నసురుల్లాబాద్**



నసురుల్లాబాద్ మండలం అంకోల్ గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకుందని, సుమారు 30 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ట్యాంకు ప్రస్తుతం పగుళ్లు ఏర్పడి, ఎప్పుడైనా కూలిపోవచ్చని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి సౌందర్యకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ప్రమాదం సంభవి ంచకముందే ట్యాంకును కూల్చివేయాలని, ప్రజల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చందూరి హన్మాండ్లు, మాజీ సర్పంచ్ మైసబోయి, పోషయ్య, సాకేత్, రవికాంత్, సాయిలు, శంకర్ తదితరులు కోరారు. ప్రజల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలో స్థానిక గిద్ద హరిజనవాడకు వెళ్లే దారిలో నూతన బీటీ రోడ్డు, మరియు బ్రిడ్జ్ నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డిలు మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గత 40 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు గిద్ద హరిజనవాడకు వెళ్లే దారిలో ఉన్న చెరువు కట్టతో పాటు బీటీ రోడ్డు పూర్తిగా కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి విలయంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నష్టం జరిగిందని, విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు ప్రజా రవాణాకు ఇబ్బందులు కలుగకుండా చెరువు కట్ట మరమ్మత్తులతోపాటు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు కేటాయించడం పట్ల షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాణ పనులు నాణ్యతతో కూడిన విధంగా చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, నాయకులు నీలా ఆంజనేయులు, విజయ్ కుమార్ గౌడ్ ఇరిగేషన్ డి ఈ ఆనందం, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బంద్ విజయవంతం చేయండి

### - పత్రిక సమావేశంలో ఉప్పు సంతోష్

**సూర్య- నవీపేట్**



42 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా ఈ నెల 18న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బందును విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సంఘాల నాయకులు ఉప్పు సంతోష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గల ఎస్ఆర్ గార్డెన్ లో ఒడ్డే రవి అధ్యక్షతను మంగళవారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ సంఘాల నాయకులు ఉప్పు సంతోష్ మాట్లాడుతూ. అగ్ర కులాల వారు ఓర్వలేకే హైకోర్టులో కేసులు వేసి రిజర్వేషన్ లను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. బీసీలు రాజకీయంగా ఎదగకుండా రాజకీయ పార్టీలు అడ్డుపడుతున్నాయని, బీసీ లందరూ ఏకమై పోరాడితే తప్ప రాజ్యాధికారం సాధించలేమని బీసీలు ఏకమై పోరాడే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్ లో బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సంజీవ్, మంత్రి గంగాధర్ గౌడ్, సాయి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## దక్షిణ ప్రాంగణంలో జాతీయ సదస్సు పోస్టర్ ల ఆవిష్కరణ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో మంగళవారం నవంబర్ 27 వ తేదీ నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ సదస్సు పోస్టర్ లను ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కృత్రిమేధపై చర్చ జరగాల్సిన ఆవశ్యకత ఉందని అందుకే గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో సదస్సు ను ఏర్పాటు చేశారని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు హాజరై సదస్సును విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి తోపాటు వివిధ రాష్ట్రాల, యూనివర్సిటీ ల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగం హెడ్ డాక్టర్ మోహన్ బాబు, పాఠ్యప్రణాలిక విభాగ చైర్మన్ డాక్టర్ హరిత లక్కరాజు, అధ్యాపకులు డాక్టర్ లలిత, డాక్టర్ ప్రతిజ్ఞ, వైశాలి, డాక్టర్ సరిత పిట్ల, దిలీప్,శ్రీమాత,.నారాయణ ,పోతన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చరీ శిక్షణా తరగతుల ప్రారంభం

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలంజడ్‌పిహెచ్‌ఎస్ తిరుమలాపూర్ క్యాంప్ పాఠశాలలో నేడు ఆర్చరీ (విలువిద్య) శిక్షణా తరగతుల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని బాన్సువాడ మండల విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వర రావు,ఎఫ్‌ఎల్‌ఎన్ మండల నోడల్ అధికారి జడ్‌పిహెచ్‌ఎస్ కోనా బాన్సువాడ ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్‌లు ప్రారంభించారు.జాతీయ ఆర్చరీ లెవెల్-1 కోచ్ మరియు పాఠశాల పీడీ శ్రీ జె. పీర్యా నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించ నున్నారు.గతంలో ఆయన శిష్యుడు డి. శ్రీశాంత్ జాతీయ స్థాయిలో పాల్గొనగా, ప్రణీత్, సూర్య, కృష్ణ సాయి వంటి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచారు.ఈ సందర్భంగా వీరు ఆర్చరీ ప్రదర్శన ఇవ్వగా,అందరి ప్రశం సలుఅందుకున్నారు.కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కరేలా శ్రీనివాస్, సీనియర్ పీడీలు తారాచంద్,అనిల్, గంగమణి,సుభాషిణి,AIBSS సెక్రటరీ శంబ్య నాయక్, మదన్ సింగ్, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు అనాధ శవాలకి అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ

**సూర్య ఇందూర్**



నేడు నగరంలోని దేవి దియేటర్ ప్రక్కన గల సార్వజనిక్ స్మశాన వాటికలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని రెండు అనాధ శవాలకి అంత్యక్రియలను నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 1వ ఠాణా పోలిస్ సిబ్బంది అనుమతితో నేడు ఈ అంత్యక్రియలను సంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయి బాబు, కోశాధికారి జయదేవ్ వ్యాస్, దర్శనం రాజు, మద్ది గంగాధర్, రవి,నరేష్ రెడ్డి, 1వ ఠాణా పోలిస్ సిబ్బంది రాజ్ గోపాల్ పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసిన మెకానిక్ అసోసియేషన్ సభ్యులు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారిని కలిసిన మెకానిక్ అసోసియేషన్ సభ్యులు. మెకానిక్ అసోసియేషన్ సభ్యుల సమస్యల ను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించవలసిందిగా కోరారు .తక్షణమే స్పందించి వెంటనే కలెక్టర్ గారికి ఫోన్ చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారు. పేద మధ్య తరగతికి చెందిన చాలామంది మెకానిక్ పైనే ఆధారపడి జీవిస్తున్నారని వారికి సరైన సౌకర్యాలు అవసరాలు అసోసియేషన్ కావాల్సినంత స్థలము, గుర్తింపు కార్డులు అదేవిధంగా ప్రభుత్వం తరఫున రావలసినటువంటి గృహ నివాసాలను, వారు కోరారు ప్రభుత్వం స్పందించి వెంటనే మా సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నారు.

## ఫిజియోథెరపీ వల్ల మానసిక ఉపశమనం లభిస్తుంది

**సూర్య- బిక్కనూర్**



ఫిజియోథెరపీ చికిత్సల ద్వారా మానసిక ఉపశమనం లభిస్తుందని, ఫిజియోథెరపిస్ట్ నవీన్ సాయి చెప్పారు. మండల కేంద్రంలో మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో ఐదుగురు విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ సాయి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రతి మంగళవారం, గురువారం ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజగంగారెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి,ఐఆర్పి మహేందర్, తల్లిదండ్రులు కళావతి,కిషన్,రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులకు ఆహ్వానం

## - జిల్లా సమన్వయ అధికారి నాగేశ్వరరావు

**సూర్య ఎల్లారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో తొమ్మిది సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదు తరగతి నుండి తొమ్మిదవ తరగతులలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా సమన్వయాధికారి జి. నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ధరఖాస్తు చేయదలచిన విద్యార్థులు తేది 23.02.2025 న నిర్వహించిన ప్రవేశపరీక్షకు హాజరు అయిఉండాలి ఇప్పటివరకు జరిగిన ప్రవేశాల కు వివిద దశలలో ఎక్కడా సీటు పొంది ఉండకూడదు. విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయము గ్రామీణ ప్రాంతాలలో లక్ష యాభైవేలు , పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయలు మించి ఆదాయము ఉండరాదు. విద్యార్థి 2024-25 విద్యా సంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4 తరగతి నుండి/5/6/7/8 తరగతి వరకు పూర్తిచేసి ఉండాలనీ తెలిపారు ధరఖాస్తు చేసుకున్నా విద్యార్థులకు ప్రవేశ పరీక్ష మెరిట్ , సంస్థ రిజర్వేషన్ నిబంధనలను అనుసరించి సీట్లు కేటాయించబడును. తగిన సంఖ్యలో ప్రవేశ పరీక్షకు హాజరయిన విద్యార్థులు లభించని పక్షంలో, ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకొని హాజరుకాని వారికి ద్వితీయ ప్రాదాన్యత ఇతరులకు తృతీయ ప్రాదాన్యత క్రమంలో లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయించ బడతాయి, అర్హత,



ఆసక్తి గల విద్యార్థులు 16, 17. తేదిలలో ప్రవేశపరీక్ష హాల్ టికెట్, కులము, ఆదాయ ధృవీకరణ పత్రములు ఒరిజినల్ తో పాటు జిరాక్స్ ప్రతులలో ఎల్లారెడ్డి లోనీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాలలో ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ధరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఈ ఎంపిక క్రమంలో వివిద గురుకుల పాఠశాలలో ఇప్పటికే ప్రవేశాలు పొందిన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవడానికి అనర్హులు, ఎటువంటి బదిలీ ధరఖాస్తులు స్వీకరించబడవని గమనించాలి అని. జిల్లా సమన్వయ అధికారి నాగేశ్వర్ రావు తెలిపారు

---

## బాలికలకు మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి

### - జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి నాగరాణి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ డే ను పాల్వంచ జడ్పీహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా బాలిక పేరు మీద వచ్చిన ముఖ్య అతిథులు ఒక్కొక్క మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ టి నాగరాణి మాట్లాడుతూ బాలికలకు ఉన్న హక్కులు చట్టాలను గురించి వివరించడం జరిగినది. అదె విదంగా న్యాయ పరంగా ఉన్న అనుమానలు వారు నివృత్తి చేస్తామన్నారు. . ట్రైని డిప్యూటీ కలెక్టర్ రవితేజ మాట్లాడుతూ బాల బాలిక ల మధ్య జెండర్ ఈక్వాలిటీ సంబందించి అవగాహన ఎవ్వలి అని ఆడ పిల్లలను అన్ని రంగాలలో సమాన అవకాశాలు ఉండాలని అన్నారు. జిల్లా మహిళా సంక్షేమ అదికారి మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువు తో పాటు భయం లేకుండా ఉన్నత శికరాలు అదిరోహించాలీ అని కల్పన చావ్లా, సునీత విలియమ్స్ లాంటి ఎంతో మంది ల అంతరిక్ష ప్రయాణం వరకు సాగాలి అని అన్నారు. ఈ కార్యక్రము లో బాగంగా జిల్లా మహిల సాదికరత కేంద్రము వారు బేటీ బచావో బేటీ పడవో పథకము లో బాగంగా విధ్యార్థులకు స్యానిటరి ప్యాడ్ లు ముఖ్య అతిథులు చేతుల మీదు గా అందించారు. ఈ సందర్బంగా ఋతు స్రావం సంబందిచిన అంశాలు విధ్యార్థులకు సూచించారు. అనంతరము ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ డే ను పురస్కరించుకొని నిర్వహించిన గేమ్స్ లో విజేతలకు బహుమతులు అందించి , బృన హత్యలకు వ్యతిరేకం అనే పోస్టర్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఈఓ తోపాటు ఇతర అధికారులు, ఈ కార్యక్రమంలో అతిథులు గా దోమకొండ సి డి పి ఓ రోచిశ్మ పాల్వంచ ఎమ్ ర్ ఓ హిమ బిందు , యం పి డి ఓ శ్రీనివాస్ మండల ప్రత్యేక అదికారి శ్రీపతి మరియు జిల్లా మహిళా సాదికరత కేంద్రం సిబ్బంది సఖి బాల రక్ష బావన్ సిబ్బంది జిల్లా న్యాయ సేవ సమితి సిబ్బంది, పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### - ఎంపీఓ ఉమలహరి



**సూర్య,లింగంపేట్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచి ఇండ్లను త్వరతిగతిన పూర్తి చేయాలని ఎంపీఓ మలహరి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించా రు. ఆయన మంగళవారం లింగంపేట్ మండలంలోని బోనాల గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్లు,పారిశుద్ధ పనులు, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టుతు మురికి కాలువలను శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు

## నందనవనంలా !...రాశివనం !!

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో అందరికీ సుపరిచితమైనటువంటి రాశి వనం , అది నేడు ఒక గార్డెన్ ఒక వనం, ఒక తోట, ఆనందాలకు హరివిల్లు అయినటువంటి ఒక కేంద్ర బిందువు, చూడముచ్చటగా అగుపించేటువంటి అందాలే కాదు, ఆరోగ్యాన్ని ఇచ్చేటువంటి ఆహ్లాదాన్ని ఇచ్చేటువంటి , స్వచ్ఛమైన గాలిని ఇచ్చేటువంటి , ఒక బృందావనమే! ఈ రాశి వనం. అది నేడు నందనవనంలా అందరినీ ఆకర్షిస్తుంది. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాలలో నేషనల్ హైవేను ఆనుకొని ఉన్నటువంటి రాశి వనంలో సుమారువేల మొక్కలతో గత కొన్ని సంవత్సరాలుగా దినదినాభివృద్ధి చెందుతూ నేడు ఒక బృందావనంలో అభివృద్ధి చెంది ంది వీనికి ప్రధాన కారణం గత కలెక్టర్ అయినటువంటి సత్యనారాయణ గారు మరియు కాలేజీ సిబ్బంది దానికి తోడు రాశివనం వాకర్స్ అసోసియేషన్ సభ్యుల శ్రమ తోడు కావడంతో అన్ని విధాలుగా అన్ని రకాల మొక్కలను అందులో పెంచి పోషించడమే కాకుండా ఒక వనమాలిని ఏర్పాటు చేసి తల వెయ్యి రూపాయలు జమ చేసి సుమారు లక్ష రూపాయలను కార్పస్ పండుగ ఏర్పాటు చేసి మొక్కల రక్షణతో పాటు వనమాలికి జీవనోపాధిని కల్పిస్తున్నటువంటి రాశి వనం సభ్యులు. అంతేకాకుండా కాలేజీ ఎన్సిసి ఆఫీసర్ ఆకుల సుధాకర్ ఎంతో శ్రద్ధ తీసుకొని విద్యార్థులతో పచ్చదనం పరిశుభ్రత అనే ప్రోగ్రాంలో స్వయాన దగ్గర ఉండి పర్యవేక్షణలో శుభ్రంగా ఉంచడం జరుగుతుంది. మరియు ముఖ్యంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యుల జన్మదిన సందర్భంగా ప్రముఖుల జన్మదిన సందర్భంగా ముఖ్య నాయకుల జన్మదినం సందర్భంగా ఒక మొక్క నాటడం దాన్ని పెంచి పోషించడం అనేది ప్రత్యేకత. ఈ యొక్క రాశి వనంలో ఆయుర్వేదానికి సంబంధించినటువంటి స్వచ్ఛమైన గాలిని ఇచ్చినటువంటి ఎన్నో మూలికలతో కూడు కున్న మొక్కలు ఉండడం ప్రత్యేకత.

## బషీరాబాద్ ఐటీఐని సందర్శించిన కలెక్టర్

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రం ను మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ వినయ్ క్రిష్ణ రెడ్డీ సందర్శించారు. నూతనంగా నిర్మాణం చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లోని మిషన్ వర్క్, హాస్టల్ వసతి, పవర్ కనెక్టన్, ఫర్నిచర్,, సివీల్ వర్క్, ట్రాస్పరెంట్ తదితర అంశాల పై శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ కోటిరెడ్డీ ని అడిగారు. శిక్షణ ప్రమాణలపై పలు సూచనలు చేశారు. మరిన్ని వివరాలు అడిగారు, తనిఖీ లు చేశారు. అయన వెంట తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ రాజ శ్రీనివాస్, ఎంపీవో సదా సీవ్, అర్ఐ శరత్, ట్రయినింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏటీఓ సంతోష్ సిబ్బంది వున్నారు.

## కూతురిపై అత్యాచారం కేసులో తండ్రికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష.

**సూర్య బాన్సువాడ**



కన్న కూతురిపై లైంగిక దాడి చేసిన నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 30,000 జరిమానా విధించింది. ఈ కేసులో బాన్సువాడ పోలీసుల వేగవంత మైన దర్యాప్తు, ప్రాసిక్యూషన్ సమర్ధవంతమైన వాదనల ఫలితంగా, ఏడాది లోపే న్యాయం సాధ్యమైంది. జనవరి 21,2025 నాడు బాన్సువాడ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్ సూర్యదేవర విజయభారతి బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. వివరాల ప్రకారం, పాఠశాల సంక్రాంతి సెలవుల అనంతరం హాస్టల్‌కు ఆలస్యంగా చేరిన ఒక విద్యార్థిని తన క్లాస్ టీచర్‌కి తన తండ్రి సెలవుల సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్నపుడు లైంగికంగా వేధించా డని తెలిపింది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు Cr. No: 26/2025, SC No: 49/2025 కింద BNS Sec 65(2)(B) మరియు POCSO చట్టంలోని Sec 5(m)(n) r/w 6 ప్రకారం కేసు నమోదు చేశారు. దర్యాప్తులో కుటుంబ సభ్యులు,గ్రామస్థుల వాంగ్మూలాలతో పాటు వైద్య ఆధారాలు సేకరించి,నిందితుడిపై అభియోగ పత్రం దాఖలు చేశా రు. కేసు విచారణలో సాక్ష్యాలు, వైద్య నివేదికలను సమీక్షించిన జిల్లా న్యాయమూర్తి CH. VRR వర ప్రసాద్ నిందితుడు దోషిగా నిర్ధారించి ఏడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ. 30,000 జరిమానా విధిస్తూతీర్పుఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర మాట్లాడుతూ,నేరం చేసినవారు ఎవరైనా సరే చట్టం నుండి తప్పించు కోలేరు. బాధితులకు న్యాయం అందించడంలో పోలీస్, ప్రాసిక్యూషన్ శాఖలు వ్యూహాత్మకంగా వ్యవహరించి వేగవంతమైన తీర్పు సాధించాయి అని అన్నారు. ఈ కేసును సమర్ధవంతంగా పరిశోధిం చిన అప్పటి DSP టి.సత్యనారాయణ, ప్రాసిక్యూషన్ తరఫున వాదించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు, ప్రస్తుత DSP యం. విట్టల్ రెడ్డి, ASI రామేశ్వర్ రెడ్డి,కోర్ట్ కానిస్టే బుల్ జి.సాయిలను ఎస్పీ అభినందించారు.

## అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

### -కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ వీణ బాయ్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి కస్తూర్బా విద్యాలయం లో అతిథి అధ్యాపకులకు ఆహ్వానిస్తున్నట్లు మంగళవారం ప్రిన్సిపల్ వీణ బాయ్ ఒక ప్రకటనలో తెలిపారు కస్తూర్బా విద్యాలయం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇంగ్లీష్ బోధించడానికి అధ్యాపకులు దరఖా స్తు చేసుకోవాలని కస్తూర్బా విద్యాలయం ప్రిన్సిపల్ (ప్రత్యేక అధికారిని) వీణ బాయ్ తెలిపారు ఆమె మాట్లాడుతూ ఈనెల 16న కస్తూర్బా విద్యాలయంలో అధ్యాపకులు పి జి సి ఆర్ టి (ఇంగ్లీష్) సబ్జెక్టు కు ఎంఏ, బిఈడి విద్యార్హత కలిగి ఉండాలని, ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు జిరాక్స్ పత్రాలతో ఎల్లారెడ్డి కస్తూర్బా విద్యాలయానికి అందజేయా లని తెలిపారు, మెరిట్ ఆధారంగా అధ్యాపకులను ఎంపిక చేస్తామని తెలిపారు

## ఈ కేవైసీ పెండింగ్ ను త్వరగా పూర్తి చేయాలి

### -గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్

**సూర్య,లింగంపేట్**



ఉపాధి హామీ కూలీల ఈ కేవైసీ పెండింగ్ ను త్వరగా పూర్తి చేయాలని సురేందర్ గ్రామస్థాయి ఉద్యోగులకు సూచించారు. అయన మంగళవారం లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులకు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు మండలంలోని వివిధ గ్రామాల్లో పెండింగ్ ఉన్న ఈ కేవైసీని బుధవారం సాయంత్రం వరకు పూర్తి చేయాలని వారికి ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నరేష్, ఎంపీఓ మలహరి,టెక్నికల్ అసిస్టెంట్లు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ వల్ల మానసిక ఉపశమనం లభిస్తుంది

**సూర్య- బిక్కనూర్**

ఫిజియోథెరపీ చికిత్సల ద్వారా మానసిక ఉపశమనం లభిస్తుందని, ఫిజియో థెరపిస్ట్ నవీన్ సాయి చెప్పారు. మండల కేంద్రంలో మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో ఐదుగురు విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ సాయి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రతి మంగళవారం, గురువారం ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.


# నేడే ఏ.పి.జె. అబ్దులకలాం జయంతి

### - ఆయన అడుగు జాడల్లో యువత కొనసాగలి: కవి లెక్చరర్ వైద్య.శేషారావు

**కామారెడ్డి సూర్య జిల్లా ప్రతినిధి).08**

ఆయన ప్రతి అడుగు ఆలోచ న భారత దేశాన్ని 2020 వర కు అన్ని రంగాలలో అభివృ ద్ధిని ఆకాంక్షించారు. మరియు ప్రయత్నించారు.అది నిజం అయిందా అంటే కొంత సందే హం తప్పదు.అవుల్ పకీర్ జైనులొద్దిన్ అబ్దుల్ కలామ్. ఆయన ఒక పడవ నడిపే తండ్రి, తల్లి సాధారణ పేద ఉమ్మడి కుటుంబం లో పుట్టి తండ్రి కి సహాయంగా పేపర్ బాయ్ గా పనిచేసిన కష్ట జీవి. తల్లి తను చిన్న కొడుకు చదు వు కోవడం తో కొంచం ఎక్కువ అన్నం పెట్టేది.మొదట్లో తిరు చిరాపల్లి లో ఎం.ఎస్సి ఫిజిక్స్ పూర్తి చేసిన ఆయనకు సంతృ ప్తి లేదు.మద్రాస్ యూనివర్సి టీ లో "ఏరో నాటికల్ స్పేస్ ఇంజినీర్ "పూర్తి చేసినారు. ఇస్రో లో శాస్త్ర వేత్తగా చేరి అనేక పరిశోధనలకు ఆద్యుడు గా మరినారు. పి.ఎస్.ల్.వి, ఎస్.ఎల్.వి 3 లాంటి స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణుల తయారీ లోకీలకపాత్రవహించారు.1998 లో పోక్రన్ అణు పరీక్షల నిర్వహణలో బాగస్తుడు అయ్యి అణ్వాయుధ లు కల్గిన దేశాల స్థానంలో నిల్పినరు.

ది హిస్టరీ ఛానెల్ మరియు జియో ఛానెల్ వారు నిర్వహిం చిన దానిలో 2 వ స్థానంలో ఉంది.ఆయన ముస్లిం గా ఖురాన్ ఎంత చదివేవారో భగవత్ గీత అంతే చదివే వారు.పరమత సాహనం తోపాటు మానవత్వం మెండు గల వాడు 11 వ రాష్ట్రపతిగా 90 శాతం పైగా మెజారిటీ తో ఎన్నికయ్యారు పూర్తి స్థాయిలో కర్తవ్యానిర్వహన తో పనిచేసి వ్యక్తి భారత దేశం లో ఏ ఒక్క వ్యక్తి వ్యతిరేకించని వ్యక్తిత్వం అతనిది.ముస్లిం పద్ధతి ప్రకా రం వివాహం చేసుకోక పోవ డం తప్పు కానీ జీవితాంతం బ్రహ్మచారిగాఉన్నారు.ఆయన శకాహారి. ఒక లక్ష మంది విద్యార్థులతో సంభాషించాలని లక్ష్యం తో పనిచేసినడు బోధన వృత్తి అంటే ఎంతో ఇష్టం రాష్ట్ర పతి తర్వాత ఎన్నో విశ్వవిద్యా లయల్లలో వివిధ అంశాలపై మాట్లాడినాడు.40 విశ్వవిద్యా లయల నుండి 7




గౌరవ డాక్టరే ట్స్,పద్మభూషణ్,పద్మవిభూషణ్ తో పాటు భారత రత్న కూ డా అందుకున్నారు.ఇవన్నీ ఒకే ఎత్తు కేవలం ఒక డ్రెస్ ,లాప్ టాప్ ,గ్రంథాలు తప్ప ఏమీ ఉంచుకోలేదు.ఎన్నో అద్భు తమైన పుస్తకాలు రాసినారు రు.2015 జులై 27 నాడు షిల్లాంగ్ లో ఐ.ఐ.ఎం లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కుప్పకూలినడు. కలలు కనండి,వాటిని చేరడా నికిప్రయత్నించండి. ఆయన లాంటి ఒక వ్యక్తిత్వం ఉన్న భారతదేశం చేసుకున్న పుణ్య ఫలం.ఆయన ఆశయాలు సాధనకు నిబద్ధతతో కూడిన యువత తో సాధ్యం. అప్పుడే అతనికి నిజమైన జయంతి మరియు నివాళి.ఆయన భార తదేశాన్నిఏస్థాయిలోఉహించారో ఆ స్థాయి లో నిలిపే బాధ్య త నిస్సందేహంగా యువతదే.

## మహిళలు శ్రీనిధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### - గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్

**సూర్య,లింగంపేట్**



శ్రీనిధి లోన్ తీసుకున్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు.ఆయన మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని లింగంపేట్ క్లస్టర్ బ్యాంకు లింకేజీ శ్రీనిధి ద్వారా ఇచ్చినటువ ంటి బట్టల దుకాణం,టెంట్ హౌస్ లపై లోన్ తీసుకొని పెట్టుకున్న దుకాణాలను పరిశీలించి ఆర్థిక లావాదేవీలు ఏ విధంగా ఉన్నాయని వారిని అడిగి తెలుసుకొని సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్,ఏపీఎం వినోద్,సీసీ గంగరాజం, గ్రామ సంఘం అధ్యక్షురాలు,శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ అమల,వివోఏ అశోక్, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## కోటిలింగేశ్వర ఆలయాన్ని సందర్శించిన మాధవానంద స్వామి.

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని ప్రముఖ కల్కి నగర్ లో నిర్మిస్తున్న కోటిలింగేశ్వర ఆలయాన్ని మంగళవారం రోజున తొగుట పీఠాధిపతులు మాధవానంద స్వామి సందర్శించారు నిర్మాణ శైలిని నిర్మాణం పూర్తయ్యే విషయాలను అర్చకులు మచ్చేంద్ర పంతులును అడిగి తెలుసుకున్నారు, అనంతరం ఆలయ పరిసరాలలోని ధ్యాన ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు, భగవంతుని కృపకు పాత్రులు అయ్యే ప్రవచనాలను భక్తులకు బోధించారు . ప్రజలు ఆధ్యాత్మికత వైపు పైనుంచి మనశ్శాంతిని పొందాలని సూచించారు.

## బాన్సువాడలో న్యాయ విజ్ఞాన సదస్సు.

**సూర్య బాన్సువాడ రూరల్**




బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అధికారిణి కుమారి టి.ఎస్.పి. భార్గవి హాజరయ్యారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి అనేక చట్టాలు ఉన్నాయని,వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచిం చారు. బాల్య వివాహాలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని, బాలికలపై అఘాయిత్యాలు జరిపిన వారిపై పోక్సో చట్టం కింద జైలు శిక్షలు తప్పవని ఆమె హెచ్చరించారు.చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాల ను నిర్ధేశించుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,సమాజానికి గౌరవం తీసుకురావాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.ఎల్. మూర్తి, ఖలీల్, పారా లీగల్ వాలంటీర్ అయ్యాలా సంతోష్, ప్రిన్సిపాల్ విజయ భారతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ ఢీ. బాలుడు మృతి

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం రహత్ నగర్ గ్రామంలో రోడ్ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో శ్రీకాంత్ అనే బాలుడు మృతి చెందాడు.వివరాలు ఇలా ఉన్నాయి.భీమ్‌గల్ పట్టణానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన స్కూల్ బస్ బడి పిల్లలను తీసుకురావడానికి రహత్ నగర్ గ్రామానికి వెళ్ళింది. మరణించిన బాలుడి తల్లి శిరీష తన పెద్ద కుమారుడిని స్కూల్ బస్సులో ఎక్కిస్తుంది.ఆ సమయంలో మూడు సంవత్సరాల వయసు గల శ్రీకాంత్ బస్ ముందు ఆడుకుంటూ ఉండగా డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సును ముందుకు నడపడం వల్ల బస్సు బాలుడిని ఢీకొనడంతో తలకి తీవ్ర గాయాలు అయి ఆసుపత్రికి తరలించే సమయంలో మరణించాడని , బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.సందీప్ తెలిపారు.

**స్కూల్ పై చర్యలు ఉండవా........?**

గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 8 తారీఖున ఇదే పాఠశాలకి చెందిన బస్సు కారేపల్లి, దేవకపేట్ గ్రామాల ప్రాంతంలో బస్ గేర్ రాడ్ విరిగి ప్రమాదం జరిగింది, అదృష్టవశాత్తు విద్యార్థులు ప్రాణపాయాస్థితి నుండి బయటపడ్డారు. ఈ స్కూల్ కు చెందిన బస్సులు అనేకమార్లు ప్రమాద గురైన, కెపాసిటీకి మించి విద్యార్థులను తరలిస్తున్న విద్యాశాఖ , రవాణా శాఖ అధికారుల స్పందించడం లేదని అప్పట్లో పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేమి, డ్రైవర్లకు సరైన శిక్షణ లేకపోవడం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

## విదేశీ ఉద్యోగాల కోసం దరఖాస్తులాహ్వానం.

**సూర్య కామారెడ్డి టౌన్**

టాంకామ్ ద్వారా గ్రీస్ దేశంలో హాస్పిటాలిటీ నిర్వహణ, సేవా రంగంలో వెయ్యి చట్టబద్ధమైన విదేశీ ఉద్యోగాల కోసం దరఖాస్తులు కోరుతున్నట్టు జిల్లా ఉపాధికల్పనాధికారి ఎం.రజనీ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఇంగ్లీష్ లో నైపుణ్యం కల్గివుండాలని, ఉచిత బీమా, భోజన, వసతితో పాటు నెలకు జీతం రూ.92వేల నుంచి రూ. లక్షా 22 వేల వరకు ఉంటుందన్నారు. హెూటల్ మేనేజ్మెంట్లో డిప్లొమా, డిగ్రీ ఉన్నవారు లేదా ప్రభుత్వ నైపుణ్యం ధ్రువీకరణ పొందినవారు దరఖాస్తు చేయవచ్చున్నారు. www.tomcom.telangana.gov లో గానీ 94400 52081, 94400 51452 ఫోన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చున్నారు.

## రెండు రోజుల జైలు శిక్ష

**సూర్య మాక్లూర్**

ఒకరికి రెండు రోజుల పాటు జైలు శిక్ష పడిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం అడవి మామిడిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగ అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చగా నిజామాబాద్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## పర్యవేక్షణాధికారులుగా ఉపాధ్యాయుల నియామకం సరైందికాదు

### - రాజన్న సిరిసిల్ల డిటిఎఫ్

**సూర్య, వేములవాడ:**

పర్యవేక్షణాధికారులుగా ఉపాధ్యాయుల నియామకం సరైందికాదనీ ం రాజన్న సిరిసిల్ల డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు అవురం సుధాకర్ రెడ్డి, వంగ తిరుపతిలు ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ పాఠశాలల తనిఖీ నిమిత్తము ఉపాధ్యాయులతో పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని, ఇది పాఠశాల విద్యారంగానికి తిరోగమన చర్యగా భావిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠశాలలో విద్యాబోధన చేయవల్సిన ఉపాధ్యాయులు పర్యవేక్షణల పేరుతో పాఠశాలకు దూరంగా ఉంటే, విద్యాబోధన కుంటుపడుతుందని, పదవతరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో లక్ష్యం పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 1473 మంది ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి విద్యార్థులకు విద్యా బోధన నుండి దూరం చేయడమేనని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రమోషన్ల ద్వారా ఖాళీగా ఏర్పడినటువంటి ఉపాధ్యాయ పోస్టులు తక్షణమే నియామకాలు చేపట్టి, విద్యాబోధన కుంటుపడకుండా చూడాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించకుండా వారిని విద్యా బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి ఖాళీగా ఉన్న డీఈవో, డిప్యూటీ డీఈవో, ఎంఈఓ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, తద్వారా పాఠశాలలను వారి ద్వారా పర్యవేక్షణ చేయాలని కోరారు.

## మద్యానికి బానిసగా మారి యువకుడి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**

మద్యానికి బానిసగా మారి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బిక్కనూర్ మండలంలోని జంగంపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నితిన్(21) అనే యువకుడు గత కొంతకాలంగా మద్యానికి బానిసగా మారి, గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని పరిశీలించిన డిఎల్పిఓ

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని పెద్దమల్లరెడ్డి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని, మంగళవారం మండల ప్రత్యేక అధికారి, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డిలు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు ఏవైనా సమస్యలు ఉంటే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి ఉన్నారు

## మహిళా ఆత్మహత్యకు కారకుడైన వ్యక్తి రిమాండ్

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండలంలోని మెంగారం గ్రామానికి చెందిన చింతకుంట రవిమహిళా ఆత్మహత్యకు కారకుడు కావడంతో అతనిని మంగళవారం రిమాండ్ కు తరలించినట్లు లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.బిచ్కుందకు చెందిన ఒక మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉండి ఆమె దగ్గర నుండి తన అవసరాలకు డబ్బు,బంగారాన్ని తీసుకొని అవి తిరిగి ఇవ్వకుండా ఆమెను శారీరకంగా హింసించడంతో అట్టి మహిళా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నదన్నారు.ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి అతనిని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

## యువ న్యాయవాది మృతి తీరని లోటు:

### - కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**



గుండెపోటుతో యువ న్యాయవాది సామ సుధీర్ మృతి చెందిన ఘటన మంగళవారం గాంధారి మండల కేంద్రంలో చోటుచేసు కుంది. విషయం తెలుసుకున్న కామారెడ్డి కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ న్యాయవాదులతో కలిసి ఆయన స్వగ్రామానికి వెళ్లి సుధీర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న సుధీర్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. న్యాయవాది కుటుంబానికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున న్యాయవాదులు పాల్గొన్నారు.